మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## విద్యార్థులు అన్ని రంగాల్లో
# రాణించాలి

- నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా...
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త:** ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేసి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేయడంతో పాటు ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రోత్స హించేందుకు ఉచిత పుస్తకాలతో పాటు అనేక సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఎందరో విద్యార్థులు నేడు ఉన్నత శిఖరాలకు చేరుకొని రాజకీయ, ఉద్యోగంతో పాటు పలు రంగాల్లో రాణి స్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని విద్యను కొనసాగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, రాబోవు బడ్జెట్ సమావేశాల్లో ప్రత్యేక నిధులను మంజూరు చేసి మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కళాశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగు తుందని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో సన్మా నించి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అనసూయ, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, సీనియర్ అధ్యాప కులు బగవేణి నర్సింహ్ములు, కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, రాజు, నిజాంతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

## నేడు 50 పడకల ఆసుపత్రి
# నిర్మాణానికి భూమి పూజ..



**కల్వకుర్తి, జూలై 09 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ ఆసుపత్రి నిర్మాణానికి బుధవారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా చేస్తామని హామీ ఇచ్చామని, హామీలో భాగంగా భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరు చేయించి పనులను ప్రారంభిస్తామన్నారు.



## ప్రతి గ్రామపంచాయతీకి ప్రభుత్వ బడి ఉండాల్సిందే..

- మండలానికి జూ. కళాశాల నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల ఉండాలి
- సాధ్యాసాధ్యాలపై పరిశీలించాలి
- జీతం తీసుకుంటున్నాం .. పని చేయాల్సిందే
- ఇకపై నేను ఆకస్మిక తనిఖీ చేస్తా : విద్యారంగ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

4

## బీఆర్ఎస్‌వి శవరాజకీయాలు

- విద్యార్థులను ఎందుకు రెచ్చగొడుతున్నారు
- కెటిఆర్, హరీష్‌రావు ఆమరణ దీక్ష చేయాలి
- డీఎస్సీ పోస్టుపోన్ చేస్తే నిరుద్యోగులకే నష్టం
- ఆగస్టు తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు
- మహబూబ్‌నగర్‌లో కార్యకర్తల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 09 ప్రభాతవార్త : ఆగస్టు నెలలో రుణమాఫీ చేసిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఐడిఓసిలో సమీక్ష ఏఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన పార్టీ ప్రధాన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు భుజాలపై జెండాలు మోసి పార్టీని నిలబెట్టి, మూడేళ్లపాటు తనవెంటే ఉండి, ఇవాళ సీఎం కుర్చీలో కూర్చోబెట్టారని కార్యకర్తలకు రుణపడి ఉంటానని అన్నారు. కార్యకర్తలు కష్టపడితే తామంతా ఉన్నతమైన పదవుల్లో ఉన్నామని రేపురానున్న స్థానిక

- మిగతా4లో..



సమీక్షలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి



## 2025 డిసెంబర్
# డెడ్‌లైన్

- పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల మినహా
- ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలి
- భూసేకరణ చెల్లింపుల్లో జాప్యం ఉండొద్దు
- ప్రాజెక్టుల వారీగా నివేదిక ఇవ్వాలి
- మహబూబ్‌నగర్ ఐడీవోసీలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టులు, విద్య, వైద్యంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష
- కలెక్టరేట్‌లో వన మహోత్సవంలో మొక్కలు నాటిన సీఎం,మంత్రులు
- మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభం
- మహిళా సంఘాలకు రూ.334 కోట్లు పంపిణీ
- రూ.396.06 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 09 ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరులోని ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేయాలని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి భూసేకరణ చెల్లింపులు చేయాలని, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్,భీమా,తుమ్మిళ్ల, ఆర్డీఎస్ పథకాలకు సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మహబూబ్‌నగర్ పర్యటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి, ముఖ్యమంత్రితో పాటు విచ్చేసిన జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర సాగునీటి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పి డి.జానకి, స్థానిక ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కూచుకుళ్ల రాజేష్, వంశీకృష్ణ, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, తూడిమేఘారెడ్డి, వాకిటి శ్రీహరి, పర్ణికరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు ఘనస్వాగతం పలికారు. కలెక్టరేట్ (ఐ.డి.ఓ.సి) ప్రాంగణంలో మంత్రులతో కలిసి మొక్కను నాటారు. ముఖ్యమంత్రి మహాగని మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం పోలీస్ శాఖ గౌరవ వందనం స్వీకరించిన

- మిగతా4లో..

# నా గెలుపును ఎవ్వరు ఆపలేకపోయారు..

దొంగలు, దొంగలు ఒకటయ్యి నడిగడ్డ ప్రాంతాన్ని దోచుకోవాలని చూస్తున్నారు..
కుర్చీల కోసమే రాజకీయాల్లోకి వచ్చారు..
బిఆర్ఎస్ వాళ్లంతా కాంగ్రెస్ పార్టీలో చేరారు :మహబూబ్‌నగర్ డికే అరుణ



విజయోత్సవ సభలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

**గద్వాల ప్రతినిధి జులై 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్‌లతో ఇంకా చిన్న, చితక పార్టీలలో ఉన్నటువంటి చిల్లర మల్లర నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన నా గెలుపును పాలమూరులో ఆపలేకపోయారని ఎంపీ డీకే అరుణ అన్నారు. దొంగలు, దొంగలు కలిసి నడిగడ్డ ప్రాంతాన్ని దోచుకునేందుకు ఆరాటప్ డుతున్నారని ఎంపీ డీకే అరుణ విమర్శలు చేశారు. కుర్చిల కోసం, పదవుల కోసం కాంగ్రెస్ నాయకులు వేరు, వేరు కుంపట్లు పెట్టుకుని కొట్లాడుతున్నారు. బిఆర్ఎస్ నాయకులందరు గద్వాల, అలంపూరు తాలూకాలను దోచుకోవ డానికి అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. తప్ప అభివృద్ధి కోసం మాత్రం కాదన్నారు. అసెంబ్లీ ఎన్నికలో భాగంగా మెడికల్ కాలేజ్ గద్వాలలో అదర, భాదరగా మంజూరు చేశారు, కాని ఎంసీఐ నుండి ఎలాంటి అనుమతులు పొందలేదు అన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎంపీగా గెలుపొంది తొలిసారి సొంత గడ్డపై గద్వాలలో అడుగుపెట్టిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీలో డికె అరుణ పాల్గొన్నారు. ముందుగా జమ్మిచెడు జములమ్మ అమ్మవారిని దర్శించు కున్న అనంతరం 2000 వేల భారీ బైకులతో జములమ్మ అమ్మవారిని దర్శించుకుని ర్యాలీ గా బయలు దేరి రాజీవ్ మార్గ్ వైఎస్సార్ చౌక్, చేపల మార్కెట్, క్రిష్ణ రెడ్డి బంగ్లా , రాజవీధి, పాతబస్టాండు, క్రిష్ణ వేణి, చౌక్ మీదుగా భారీ ర్యాలీ లో డికె అరుణ పాల్గొన్నారు. అనంతరం గద్వాల పట్టణంలోని ఎస్వీ ఈవెంట్ హాల్‌లో విజయోత్సవ సభ మహబూబ్‌నగర్ ఎంపీ డీకె అరుణ పాల్గొని మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ కు భారీ మెజార్టీ ఇచ్చినందుకు కార్యకర్తలకు శిరస్సు వంచి ధాన్యవాదాలు తెలిపారు. గద్వాల నియోజకవర్గంలోని జరుగుతున్న రాజకీయ పరిణామాలు మనం చూస్తున్నాము. జెడ్పిచైర్‌పర్సన్, కాంగ్రెస్ అభ్యర్థి సరితను గద్వాలలో ఓడగొట్టేందున శపథాలు చేసి పాలమూరులో నన్ను ఓడగొట్టడానికి ఊరూరా తిరిగి ప్రచారం చేసిన పాలమూరు ప్రజలకు డీకే అరుణ గురించి తెలుసు కాబట్టి పాలమూరు ప్రజలు ఆదరించి నన్ను ఎంపీగా గెలిపించారన్నారు. ఆమె ఈ ప్రాంతానికి చెందిన నాయకురాలు కాదు కాబట్టి ప్రజలు ఆమెను ఓడించారు తప్ప నేను ఓడించలేదన్నారు. రాజకీయాలు అసలే తెలవని వ్యక్తులు రాజకీయాలు చేస్తే ఇట్లే ఉంటుందన్నారు. ఈ ప్రాంతం కోసం 20 సంవత్సరాలు అహర్నిశలు కష్టపడి పనిచేశానని, జిల్లా అభివృద్ధి కోసం పనిచేశానని, వాళ్లు కేవలం కుర్చీల కోసమే రాజకీయం చేస్తున్నారని డీకే అరుణ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో గద్వాలలో ఏమి అభివృద్ధి జరిగిందని, బిఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఏమి చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరాడని విమర్శించారు. అధికార పార్టీలో చేరిన ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజల కోసం పనిచేయాలని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలైనా ఇండ్లు ఇవ్వలేదని, ఇళ్లపట్టాలు ఇవ్వలేదని రేషన్ కార్డులు ఇవ్వలేదని, నెట్టెంపాడు మిగిలిన పనులు పూర్తి చేయలేదని ఇప్పటికైనా పూర్తి చేసి నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రాములు, ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి, అప్సర్ పాషా, మాజీ చైర్మన్‌లు, కృష్ణవేణి, బండ్ల పద్మావతి, కౌన్సిలర్లు త్యాగరాజు, జయశ్రీ, కుమ్మరి శ్రీనివాసులు, రామంజనేయు లు, పాండు, బండల వెంకట్ రాములు, దాసు, రవి, ఎకబోటే , సంజీవ్, భరత్ , ద్వాజా, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



విజయోత్సవ ర్యాలీలో బైకులతో వెళ్తున్న కార్యకర్తలు



విజయోత్సవ ర్యాలీలో బైకులతో వెళ్తున్న కార్యకర్తలు


## ఆత్మకూర్ ఆసుపత్రిలో
# ఊడిపడ్డ పైకప్పు పెచ్చులు..

**ఆత్మకూర్ జులై 09 ప్రభాతవార్త :** మండల కేంద్ర మైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సాయంత్రం ఆసుపత్రి భవనం పై కప్పు పెచ్చులు ఊడిపోవడంతో రోగులు తీవ్ర భ యాందోళనకు గురయ్యారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఆసుపత్రి భవనం పై కప్పులు ఊడిపడ్డ సమయంలో రోగులు ఎవరు లేకపోవడంతో ప్ర మాదం తప్పింది. గతవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆత్మకూర్ ఆసు పత్రి మరమ్మత్తుల కోసం ప్రత్యేక నిధులు కేటాయిం చాలని తెలంగాణలో శవాలకు పోస్టుమార్టం నిర్వ హించి ఏది ఆరు బయట చేస్తున్న విషయాన్ని ప్రభు త్వం గుర్తించాలని పేర్కొన్న తరుణంలో ఆత్మకూర్ ఆసుపత్రికి మహర్దశ చోటుచేసుకుందని పలువురు అభిప్రాయపడ్డారు. కానీ మంగళవారం సాయంత్రం పై కప్పు పెచ్చులు ఊడిపడిన సందర్భంలో ఆసు పత్రికి రావాలంటేనే రోగులు బయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



ఆసుపత్రి భవనం పై కప్పు పెచ్చులు ఊడి పడిన దృశ్యం

## దవాఖానలోకి వర్షపు నీరు..





జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో వర్షపు నీరు

4లో..

## ఎర్రవల్లిలో ఎంపీ డీకే అరుణకు ఘన స్వాగతం



**ఇటిక్యాల జులై 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు మంగళవారం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఏప్రిల్ 13వ తేదిన జరిగిన సార్వత్రిక ఎన్నికలు జరగగా దేశవ్యాప్తంగా ఎన్నికల కౌంటింగ్ జూన్ 4వ తేదీన చేపట్టగా మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానం నుండి బిజెపి పార్టీ నుండి ఎంపీగా డీకే అరుణ పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిపై విజయం సాధించారు. ఈ నేపథ్యంలో బిజెపి పార్టీ నుండి ఎంపీగా గెలుపొందిన డీకే అరుణ మొదటిసారిగా సొంత నియోజకవర్గం గద్వాలకు వస్తుండగా వారు ఎర్రవల్లిలో ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అక్కడి నుండి గద్వాలకు బయలుదేరారు.

## బ్యాంక్ పథకాలపై ప్రజలకు అవగాహన



**ఇటిక్యాల జులై 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వేముల గ్రామంలో మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంకు సహకారంతో, సొసైటీ ఫార్ సోషల్ ట్రాన్స్ ఫార్మేషన్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ అశోక్ అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకింగ్ సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకోవాలని, అదే విధంగా నగదు రహిత లావాదేవీలు నిర్వహించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అలాగే డిపాజిట్ ఖాతాల గురించి, డిపాజిట్ ఖాతాలు కల్గి ఉండడం వలన అదనపు ప్రయోజనాలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, వయోవృద్ధులకు బ్యాంకింగ్ కల్పించిన సదుపాయాలు వంటి అంశాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా కోఆర్డినేటర్ శేఖర్ మాట్లాడుతూ ఆర్థిక మోసల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ మధుకృష్ణ , రవి సాగర్, జగదీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాల పంపిణీ



**ఉప్పునుంతల, జులై 09 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తాడూరు గ్రామంలో భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాఠశాల విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమానికి ఉప్పునుంతల ఎస్సై లెనిన్ ముఖ్య అతిథిగా హాజరై పలకలు, నోట్ పుస్తకాల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు పలకలు, నోట్‌పుస్తకాలను పంపిణీ చేయడం ఆదర్శనీయమన్నారు. భగత్‌సింగ్ యూత్ సభ్యులు, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఎ ఖలీద్, యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్‌గౌడ్, గోవింద్ సింగ్, ప్రహ్లాదరామ్, చరణ్, శివ, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉట్కూర్, జులై 09 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో స్థానిక వివేకానంద చౌరస్తాలో అచల భారతీయ విద్యార్థి పరిషత్ ఉట్కూర్ నగరశాఖ ఆధ్వర్యంలో 76వ ఎబివిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెండా విష్కరణ చేసి ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు బాలాంజనేయులు, అరుణ్ మాట్లాడుతూ ఎబివిపి ఏ పార్టీకి సంబంధించింది కాదని జాతీయతే ఊపిరిగా దేశభక్తి ప్రాణంగా విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేసేటటువంటి ఏకైక సంస్థ ఏబీవీపీ అన్ని క్రీడా మైదాన సమస్య కొరకు కళాశాల సమస్యల కొరకు విద్యార్థులకు సరైన సమయంలో బస్సులు ఏర్పాటు చేసే విషయంలో, మధ్యాహ్న భోజన పథకంలో, పాఠశాల మౌలిక వసతులపై, ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు, ప్రేరణాత్మక కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని విద్యారం సమస్యలపై పోరాడటానికి ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యులు, నందకిశోర్, మధు, అభిషేక్, నరేష్, కార్తీక్, అవినాష్, నవీన్, బోజేష్, శివ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బాలేశ్వర్ గుప్తా



**ఆత్మకూర్ జులై 09 ప్రభాతవార్త :** ఆత్మకూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పట్టణానికి చెందిన బాలేశ్వర్ గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం రాత్రి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగిన ఆర్యవైశ్య సంఘం సభ్యుల సమావేశంలో బాలీశ్వర్ గుప్తాను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్యుల ఐక్యత కోసం పనిచేస్తానని ఆర్యవైశ్య సంఘంలో పనిచేస్తున్నటువంటి ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. అంతేకాకుండా ఆర్యవైశ్య సంఘంలో కడు పేదరికం అనుభవిస్తున్న వారికి తమ సంఘం ఆయన అన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన బాలేశ్వర్ గుప్తాను పలువురు ఘనంగా సన్మానించారు.

## అమ్మవారి సన్నిధిలో ఎంపీ డీకె అరుణ



**గద్వాల ప్రతినిధి జులై 9 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఎంపీగా గెలుపొంది తొలిసారి సొంత గడ్డ పై గద్వాల్‌లో అడుగు పెట్టిన డికె అరుణకు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. జములమ్మ ఆలయంలో ఎంపీ డీకే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2000 వేల భారీ బైకులతో జములమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ర్యాలీగా బయలు దేరారు. పటాకులు, మోతలు, డీజే పాటలతో నగర వీధులు హోరెత్తినాయి. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ లు కృష్ణవేణి, పద్మావతి, కౌన్సిలర్‌లు, త్యాగరాజు, రామాంజనేయులు, కుమ్మరి శ్రీనివాస్‌లు, బండల పాండు, రజక జయశ్రీ, బిజెపి నాయకులు రవి ఎకబోటే బండల వెంకట్రాములు, స్పీడ్ రవి ప్రకాశ్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు3, నోట్ పుస్తకాలు అందజేత



**అడ్డాకుల, జులై 09 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో స్నేహ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డి. రాంరెడ్డి వారి ఆధ్వర్యంలో ఉచితంగా విద్యార్థులకు 420 స్కూల్ బ్యాగులు, 10 వేల నోటు పుస్తకాలను స్నేహ కంపెనీ బ్రాంచ్ ఎడ్వి రామేశ్వర్‌రెడ్డి అందజేశారు. రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బీదవాళ్ల కాదని, బీదరికాన్ని అధిరోహించి, మీ మేధస్సుకు పదును పెట్టి నాలుగైదు సంవత్సరాలు కష్టపడితే చాలు ఉన్నత స్థాయిలో ఉంటారన్నారు. ఈ సంవత్సరం పదో తరగతి విద్యార్థులు 10/10 మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, పిఎస్ ప్రధానోపాధ్యాయురాలు రాములు, జుర్రు నారాయణ, అరవింద్, రాజ్‌కుమార్, పిడి మంజుల, ఉపాధ్యాయ బృందం, స్నేహ ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# బీసీలను విస్మరిస్తే తగిన గుణపాఠం చెప్తాం..

### బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌సాగర్




మాట్లాడుతున్న శ్రీనివాస్‌సాగర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 09 ప్రభాతవార్త :** బీసీలను అవసరానికి వాడుకొని, అణగదొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు బిసి సమాజం మొత్తం సిద్ధంగా ఉందని బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్ హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను ప్రతి విషయంలో విస్మరించి కార్పోరేషన్ పదవుల్లో, మంత్రి మండలిలో, నామినేటెడ్ పదవుల్లో, పదోన్నతుల విషయంలో తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నారని ఇలాగే భవిష్యత్తులో పునరావృతమైతే బిసిల నుంచి వ్యతిరేకతను మూటకట్టుకోవాల్సి వస్తుందన్నారు. గద్వాలలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొని అక్కడ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచి గెలుపు దిశగా అడగులు వేసిన బిసి బిడ్డ సరిత తిరుపతయ్యను ఈ రోజు అన్యాయానికి గురి చేశారన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిపై గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎమ్మెల్యే పేరుమీద పోస్టులను సృష్టించి మంత్రి పదవి రేసులో ఉన్న అతనికి ఇబ్బందులు కల్పించే విధంగా అగ్రవర్ణ నాయకులు తెరవెనుక కుట్రలు పన్నుతున్నారని శ్రీనివాస్‌సాగర్ అన్నారు. అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రదీప్‌కుమార్‌గౌడ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీన వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని, పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకుని జాయిన్ అయినా ఈ రోజు వరకు సముచిత స్థానం కల్పించకపోవడం వెనుక ఉన్న అగ్రవర్ణ కుట్రలను శ్రీనివాస్‌సాగర్ ఖండించారు. అదే ఒక రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తి అయితే అర్ధరాత్రి పార్టీలోకి తీసుకుని కండువాలు కప్పి, అప్పటికప్పుడే పదవులు కట్టబెట్టడం చూస్తున్నామన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలుగా వివిధ రాజకీయ పదవుల్లో ఉన్న పిఎసిఎస్ ఛైర్మన్ సుదర్శన్‌గౌడ్‌ను రాజకీయంగా ఇబ్బందులు పెడుతూ, చేస్తున్న పనుల్లో అడ్డంకులు సృష్టిస్తూ భవిష్యత్తులో రాజకీయంగా తమకు పోటీ అవుతాడనే ఉద్దేశంతో అగ్రవర్ణ నాయకులు కుట్రలు పన్ని ఇబ్బందులు పెట్టడాన్ని బిసి సమాజ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, బిసి సమాజ్ కో సవారి సత్యం పాల్గొన్నారు.

## రేపటి ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయండి..



కార్మికుల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియూ నాయకుడు వెంకట్‌స్వామి

**గద్వాల ప్రతినిధి జులై 9 ప్రభాతవార్త:** కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం రేపు జరిగే ధర్నా కార్యక్రమాలలో అన్ని మండలాల్లో ఉన్న కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి పిలుపునిచ్చారు. కార్మికుల కోరికల దినాన్ని జయప్రదం చేయాలని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపాల్ కార్మికులతో, పాత బస్టాండ్ వద్ద ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కార్మికులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు తమ కోరికలను వ్యక్తపరుచుకునేందుకు గత కొంతకాలం నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకిచ్చిన హామీలను అమలు చేయాలని రేపు మండల కేంద్రాల వద్ద జరిగే ధర్నాలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్మిక వర్గానికి కనీస వేతనాలు అందజేయకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించకుండా పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలకు దూరం చేసే కార్మికులతో శ్రమదోపిడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ ధర్నాలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. అత్యున్నత న్యాయస్థానమే సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని గత కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వానికి సూచించిన పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్, నరసింహ, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘటన కోశాధికారి మహేశ్, ప్రైవేటు ఎలక్ట్రిషన్ కార్మికులు గోపి, తిమ్మప్ప, పరుశురాం, రఘు, జమ్మన్న, సుధాకర్, సతీష్, వీరేష్, నాగమ్మ, సీతమ్మ, హరికృష్ణతదితరులు ఉన్నారు.

## ఆరోగ్య పరీక్షలు పేరిట జరుగుతున్న దోపిడిపై విచారణ చేయాలి..




తహశీల్దార్ కార్యలయం దగ్గర ధర్నా చేస్తున్న కార్మికులు

**కొత్తకోట జులై 09 ప్రభాతవార్త :** భవన ఇతర నిర్మాణ కార్మికులందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టెండర్ లేకుండా కాంట్రాక్టర్లకు ఇవ్వడంతో వెల్ఫర్ బోర్డు నిధులు దోపిడికి గురవుతున్నాయని వాటిపై విచారణ జరిపించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బలి నిక్సన్ డిమిండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన పెండింగ్ క్లెయిమ్స్ నిధులను విడుదల చేయాలని కేంద్ర కార్మిక చట్టాల ప్రకారంగా భవన నిర్మాణ కార్మికులకు స్కాలర్షిప్‌లు, గృహ వసతి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిల్ లను కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కే వెంకటయ్య, అంబాభవాని తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు గొల్ల వెంకటయ్య, కార్యదర్శి పి.కురుమూర్తి, సీనియర్ నాయకులు అస్కాన్ శ్రీనివాసులు, ఆశన్న, పి.జనార్ధన్, భాస్కరు, రమేష్, రాములు, శ్రీను, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

### జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వినతి



వినతిపత్రం ఇస్తున్న బిజెపి నాయకులు

**కొత్తకోట జులై 09 ప్రభాతవార్త :** అధికారంలోకి వచ్చి 200 రోజులు అయిపోతున్నా, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, కమిటీల పేరా కాలయాపన చేస్తుందని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం రాష్ట్ర కిసాన్ మోర్చా పిలుపుమేరకు వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొత్తకోట డిప్యూటీ తహశీల్దార్ శివ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్ పదవులను పార్టీ కార్యకర్తలకు ఇవ్వడంలో ఉన్న శ్రద్ధ రైతుల మీద లేకపోవడం శోచనీయం అని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై, నెల రోజులు దాటుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా ఇప్పటివరకు అమలుకు నోచుకోకపోవడం బాధాకరం అని అన్నారు. రూపాయలు 2,00,000 లక్షల వ్యవసాయ రుణమాఫీ తక్షణమే చేపట్టాలి. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15000 చొప్పున తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా కింద ఎకరాకు రూపాయలు 15000 వేలు వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వ్యవసాయ కూలీలకు రూపాయలు 12000/- లు తక్షణమే చెల్లించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా యోజన పథకాన్ని తక్షణమే ఈ రాష్ట్రంలో అమలు పరచాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లను తక్షణమే అమలు చేయకపోతే భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము భరత్ భూషణ్, కోటీశ్వర్ రెడ్డి, పబ్బా నరేందర్ గౌడ్, ఆర్మీ బాలస్వామి, వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, ఆవుల రాఘవేందర్ గౌడ్, వాసు, స్టార్ బాలు, విక్రమ్ గౌడ్, సింగల్ విండో మాజీ డైరెక్టర్ బాలస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పియూ విద్యార్థికి రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంక్..

### అభినందించిన పియు అధ్యాపక బృందం



రాముడిని అభినందిస్తున్న పియు అధ్యాపక బృందం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 09 ప్రభాతవార్త :** పాలమూరు జిల్లా నుండి నిరుపేద కుటుంబంలో జన్మించిన విద్యార్థి రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంక్ సాధించడంపై పియు అధ్యాపక బృందం రాముడును అభినందించారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో తెలుగులో పిహెచ్‌డి చేస్తున్న రాముడుది జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం మన్నపురం గ్రామం, ప్రాథమిక విద్యాభ్యాసం, హైస్కూల్ విద్యాభ్యాసం ధరూర్ మండలంలోనే సాగింది. ఇంటర్మీడియట్ గద్వాల్ జూనియర్ కళాశాల డిగ్రీ పాలెం ఓరియంటల్ కళాశాల శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో పూర్తి చేసి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో హెచ్‌సియు ఎంట్రన్స్‌లో ప్రథమ ర్యాంక్ సాధించి ఎంఏ తెలుగు సెంట్రల్ యూనివర్సిటీలో పూర్తి చేశాడు. అనంతరం యుజిసి నిర్వహించిన నెట్, జెఆర్ఎఫ్ అర్హత సాధించి , మొదట ప్రయత్నం లోనే టీజీపీఎస్సీ నిర్వహించినటువంటి జేఎల్ పరీక్ష తెలుగులో 4వ ర్యాంక్ సాధించాడు. ప్రస్తుతం పాలమూరు విశ్వవిద్యాలయంలో తెలుగులో పిహెచ్‌డి డాక్టర్ మున్నేమోని కృష్ణయ్య పర్యవేక్షణలో చేస్తున్నారు. ఇటీవల టీజీపీఎస్సీ ప్రకటించినటువంటి జేఎల్ తెలుగులో రాష్ట్రస్థాయి ఫోర్త్ ర్యాంక్ సాధించడంపై పాలమూరు విశ్వవిద్యాలయం యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. చంద్రకిరణ్, ప్రిన్సిపల్ డా. మణిమోని కృష్ణయ్య విద్యార్థిని అభినందించారు. పాలమూరు విశ్వవిద్యాలయం యూనివర్సిటీ పీజీ కళాశాల తలుగు శాఖ అధ్యక్షురాలు డా.నేమ్మికంటి సంధ్యారాణి, అధ్యాపకులు డా.బి.రవిందర్‌గౌడ్, డా.జై తిరుపతయ్య, రఘు, పియూ పిఆర్ఓ డా. రవికుమార్, విద్యార్థిని అభినందించారు.

## రైతులు వ్యవసాయశాఖ సూచనలు పాటించాలి



సిఫారసు మేరకు ఎరువులు వాడాలని సలహాలిస్తున్న ఏఓ

**లింగాల, జులై 09 ప్రభాతవార్త :** రైతులు తన నిర్ణయాలు తీసుకోకుండా వ్యవసాయశాఖ సలహాలు, సూచనల మేరకు ఎరువులు వాడాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామ శివారులోని మొక్కజొన్న పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న పంటలకు అధికంగా యూరియా, ఎరువులు వాడుతున్నారని, సిఫారసు చేసిన మోతాదులోనే వాడాలన్నారు. మొక్కజొన్న పంటలకు దశలవారిగా ఒక ఎకరానికి 30 రోజులకు ఒక బస్తా, 45 రోజులకు ఇంకో బస్తా వాడాలని సూచించారు. రైతులకు తెలియక యూరియా ఎరువులు వాడుతున్నారని, వాడడం వలన పంట ఏపుగా పెరిగి, చీడపీడల పురుగులు ఆశించి పంటలను నష్టపరుస్తాయని తెలిపారు. వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు తీసుకోవడంవల్ల చీడపీడల పురుగులు ఆశించకుండా ఉంటాయన్నారు.

## కొత్తమొల్గరలో ఘనంగా వనమహోత్సవం..!!



**భూత్పూర్, జులై 9, ప్రభాతవార్త :** 75వ వనమహోత్సవంలో భాగంగా మంగళవారం భూత్పూర్ మండలం కొత్తమొల్గర గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి కదిరే శేఖర్ రెడ్డిలు మొక్కలు నాటారు. భూత్పూర్ మండల అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ) ప్రభాకర్‌చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహ్మారెడ్డి, తమ్మన్న గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మక్తల్ టౌన్, జులై 09 ప్రభాతవార్త :** అచల భారత విద్యార్థి పరిషత్ 76వ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మక్తల్‌లో స్వామి వివేకానంద చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి విద్యార్థి యువనాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నో విద్యారంగ సమస్యలపై ఆనాటి నుండి ఈనాటి వరకు అలుపెరగని పోరాటం చేస్తూనే ఉన్నదని, అంచెలంచెలుగా కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు విస్తరిస్తూ రూ. 50 లక్షల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యా సంస్థగా పేరు పొందిందని కొనియాడారు. కార్యక్రమంలో కార్యవర్గ నాయకులు మంజునాథ్, వినయ్‌కుమార్, ఎబివిపి పట్టణ యువ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**అడ్డాకుల, జులై 09 ప్రభాతవార్త :** మండలంలోని కందూర్ గ్రామానికి చెందిన వడ్డె శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు మున్నూరు రమేష్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. మున్నూరు వెంకట్, రాములు, వెంకటేష్, ఆంజనేయులు, బాలయ్య, గ్రామస్తులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకపోతే చర్యలు:ఎస్సై లెనిన్



**ఉప్పునుంతల, జులై 09 ప్రభాతవార్త :** ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఉప్పునుంతల ఎస్సై లెనిన్ అన్నారు. మంగళవారం పోచమ్మ చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టారు. లైసెన్స్ నంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనాలను గుర్తించి వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు. కొత్త ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రకారం ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినట్లయితే భారీగా జరిమానాలు చెల్లించాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే ఆ వాహనాలను సీజ్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలను తక్షణమే వాహనదారులు నంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని సూచించారు. ఫైన్ విధిస్తామని ఆయన తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం తాగి వాహనాలను నడపరాదని దీనివల్ల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజు ఒకచోట పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. వాహనాలు నడిపితే రూ. 25 వేలు విధించడంతో పాటు ఓనర్‌పై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు కొత్త ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని రోడ్డుపై జాగ్రత్తగా మసలుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా వాహనాల డ్రైవింగ్ ఉండరాదని ఆయన సూచించారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్, జులై 09 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని వనాయికుంట ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలంగా పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు నరసింహులు, ఉపాధ్యాయుడు పి. బాలరాజు ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియలో భాగంగా వేరే పాఠశాలలకు బదిలీ కావడంతో గ్రామస్తులు, విద్యార్థులు మంగళవారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేసివీడ్కోలు పలికారు. గతపదేళ్లుగా తమపిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించి, వారిలోని ప్రతిభా పాఠవాలను వెలికితీసిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేసి పూల మాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు నరసింహయాదవ్, శంకర్, వైఎస్‌నర్సిం లు, టి. శ్రీనివాసులు యాదవ్, ఎస్. లక్ష్మణ్, రాము, రవిబాబురావు, రమేష్, అంగన్‌వాడిటీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రాజేష్

**బిజినేపల్లి, జులై 09 ప్రభాతవార్త:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిద్ధార్థ కుటుంబానికి ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి పరామర్శించి మనోధైర్యం చెప్పారు. మండల పరిధిలోని పాలెం గ్రామానికి చెందిన గోవిందు శేఖర్ కుమారుడు నాని (సిద్ధార్థ్) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. కుటుంబంలో ప్రమాదవశాత్తు కుమారుడు మృతి చెంద డం తీవ్ర మనోవేదనకు గురికావడం జరుగుతుందని కానీ మనోధైర్యం కోల్పో కుండా ఇతర కార్యక్రమాలపై దృష్టి సారించాలని స్థానిక ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి సూచించారు. కుమారుడునితలచుకుంటూ కుంగిపోకుండా ఆరోగ్యంపై దృష్టి సారించి మనోవేదన నుండి త్వరగా కోలుకోవాలని కోరారు. కుమారుడి మృతి శేఖర్ కుటుంబానికి తీరనిలోటని ఎమ్మెల్యే అన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్‌మలిశెట్టి వెంకటస్వామి, కావలి నిరంజన్, జయకృష్ణ, రామకృష్ణ ఉన్నారు.

## మాజీ జడ్పీటిసికి ఘనంగా సన్మానం



మాజీ జడ్పీటిసిని సన్మానిస్తున్న గిరిజన నాయకులు

**బిజినేపల్లి, జులై 09 ప్రభాతవార్త:** మాజీ జడ్పీటిసి తూము హరిచరణ్‌రెడ్డిని గిరిజన నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు తూము నరోత్తంరెడ్డి కుమారుడైన హరిచరణ్‌రెడ్డి జడ్పీటిసిగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోనే అత్యధికంగా గిరిజన తండాలో ఉన్న లట్టుపల్లి ప్రాంతంలో గిరిజనుల విద్య, ఉపాధి అవకాశాల కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మూడవత్ గోవింద్‌నాయక్, పులియ నాయక్, వంశినాయక్, కృష్ణనాయక్, బోజ్యానాయక్, దశరథ్‌నాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలపై నంబర్ ప్లేట్ తప్పనిసరి



మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్సై జగన్‌మోహన్

**లింగాల, జులై 09 ప్రభాతవార్త:** వాహనదారులు నంబర్ ప్లేట్ లేని వాహనాలకు నంబర్ ప్లేట్ తప్పనిసరగా అమర్చుకోవాలని ఎస్సై జగన్‌మోహన్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు లింగాల మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్లేట్‌లేని 20 వాహనాలను సీజ్ చేశామని తెలిపారు. పోలీస్ వారి సూచనల మేరకు మంగళవారం వాహనదారులు తన సొంత ఖర్చులతో 15 వాహనాలకు నంబర్ ప్లేట్ అమర్చుకున్నట్లు తెలిపారు. ఇకనుంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, నంబర్ ప్లేట్‌లేని వాహనాలు నడిపిస్తే ఆ వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

## కోర్టు ఆవరణలో న్యాయవాదుల నిరసన

**కల్వకుర్తి, జులై 09 ప్రభాతవార్త:** అక్రమ కేసులతో న్యాయవాదిని బేడీలు వేసి అరెస్ట్ చేయడం దుర్మార్గమని బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ అన్నారు. భద్రాచలం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది కృష్ణ ప్రసాద్‌పై తప్పుడు కేసులు పెట్టి పోలీసులు బేడీలు వేసి కోర్టుకు తీసుకొని రావడం దుర్మార్గచర్య అని, దానికి నిరసనగా మంగళవారం కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు దుర్మార్గమైన చర్య అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రాజ్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో పోలీసులకు వ్యతిరేకంగా వారి చర్యల వల్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ హంతకులు దోపిడీదారులను అరెస్ట్ చేసినట్లు ఓన్యాయవాదిని అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. పోలీసుల అత్యుత్సాహన్ని న్యాయవాదుల పట్ల వారి దుర్మార్గమైన చర్యలను ఖండిస్తూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. నిరసనకార్యక్రమంలో న్యాయవాదులు వెంకట్‌గౌడ్, జయలక్ష్మి నారాయణ, బి. అమరేందర్, నరేందర్‌రెడ్డి, ఎస్. వెంకటేష్, ఎస్. మల్లేష్, జయంత్‌కుమార్, నాగరాజు, రాంగోపాల్‌తో పాటు పలువురు ఉన్నారు.



కోర్టు ఆవరణలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

# సామాజిక రుగ్మతలపై పోరాడాలి

■ ఆత్మకూర్ మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్

**ఆత్మకూర్ జులై09 ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో విద్యార్థి నాయకులు విద్యారంగ సమస్యలతో పాటుగా సామాజిక రుగ్మతలపై పోరాడాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఆత్మకూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఎం శ్రీధర్‌గౌడ్ అన్నారు. మంగళవారం రోజు ఆత్మకూరు పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 76వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి నాయకులు ప్రస్తుతం విద్యారంగ సమస్యలతో పాటుగా సమాజంలోని ఆర్థిక అసమానతలు సామాజిక రుగ్మతలపై పోరాటాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయాల్సి న



సమావేశానికి హాజరైన విద్యార్థిని విద్యార్థులు



ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్

అవసరం ఎంతైనా ఉందని ఆయన పెర్కొన్నారు. కేవలం 40 మందితో ఏర్పడినఏబీవీపీ శాఖ ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఆవిర్భవించడంఅన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్నపోరాటాలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ సమస్య నిర్మూలన కోసం హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. అంతకుముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలనుఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అఖిల్ మనీ స్వామి తదితరులతో పాటుగా ఆర్‌ఎస్‌ఎస్ సీనియర్ నాయకులు లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# క్షయ, టిబి వ్యాధుల పట్ల అవగాహన

**పాన్‌గల్ జులై 09 ప్రభాతవార్త:** గ్రామాల్లో టీవీ, క్షయ వ్యాధులు ప్రబలకుండా ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందకుండా ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని అన్నారం, దావాజిపల్లి గ్రామాల్లో క్షయ వ్యాధి గురించి మండల వైద్యాధికారి ఆదేశానుసారం వైద్య సిబ్బంది టీబీ వ్యాధి నిర్ధారణ(ఎసిఎఫ్), అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనుమానితుల నుండి తెమడ (కళ్లే)ను వ్యాధి నిర్ధారణ కొరకు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి ఎక్కువగ ధూమపానం నుంచి వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యాధి సోకిన వారు బయట తిరగకుండా, ఆరుబయట ఉమ్మి వేయరాదన్నారు. వైద్యులు సూచన మేరకు 6 నెలలు క్రమం తప్పకుండ మందులు వాడితే వ్యాధి కచ్చితంగా నయం అవుతుందన్నారు.. టీబీ వ్యాధి చాప కింద నీరుల సాగుతోందనీ వ్యాధి సోకేదాక తెలియదనీ వ్యాధిపై ప్రతి ఒకరికి అవగాహన ఉండాలన్నారు. క్షయ వ్యాధి జుట్టు, గోళ్లు మినహా శరీరంలోని అన్ని అవయవాలకు వ్యాపించే అవకాశాలు వున్నాయని ఎక్కువగ ఊపిరితిత్తులు, పేగులు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, వెన్నముక, శోచరసగ్రంతులకు సోకుతుందన్నారు.. వ్యాధి సోకిన వారికి నిక్షయ్ పోషణ్ యోజన పథకం ద్వారా బలవర్ధక పోషకాహారాన్ని తినేందుకు వ్యాధి పూర్తిగ నయం అయేవరకు



ప్రతి నెల 500 రూపాయలు టీబీ వ్యాధిని గుర్తించడం రెండు వారాలకు పైగ ఎడతెగని దగ్గు, జ్వరం తెమడలో రక్తం పడటం గుర్తించే రీతిలో బరువు తగ్గటం ముఖ్య లక్షణాలుగా గుర్తించలన్నారు. ఛాతి ఎక్సరేలో అసాధారణ మచ్చలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమ అనంతరం వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి వర్షాకాలం కారణంగా కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు రాకుండ వ్యక్తి గత పరిసరాల పరిశుభ్రత పాటించి నీరు నిల్వకుండా చూసుకొని దోమలుకుట్టకుండచూసుకోవాలని తెలియపరిచారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రామచందర్, రేవతి, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జాతి పున: నిర్మాణంలో భాగస్వాములవుదాం!

ఏబీవీపీ పూర్వ జిల్లా కన్వీనర్ అజయ్ కుమార్

**కొత్తకోట జులై09 ప్రభాతవార్త:** జాతి పున: నిర్మాణంలో భాగస్వాములవుదామని ఏబీవీపీ పూర్వ జిల్లా కన్వీనర్ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఏబీవీపీ కొత్తకోట శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివేకానంద విగ్రహం దగ్గర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ఏబీవీపీ జులై 9, 1949 లో ఢిల్లీ యూనివర్సిటీలో కేవలం 5 మంది విద్యార్థులచే ప్రారంభించారని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలలో అతిపెద్ద జాతీయవాద విద్యార్థి సంఘంగా కొనసాగుతుందని చెప్పారు. ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. దేశ భక్తిని పెంపొందించుటకు నిర్మాణాత్మక కార్యక్రమాలు, సేవ కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. ఏబీవీపీ తెలంగాణ కోసం నా రక్తం, నా తెలంగాణ, హరిత తెలంగాణ పేరు మీద



ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థులు

ఒకే రోజు కోటి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీనాయకులు పరుశరాం, శివరాం, జస్వంత్, యస్వంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

**ఇటిక్యాల్ జులై9 ప్రభాతవార్త:** బాల్య వివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను వారి రక్షణలో ఉంచుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మానపాడు ప్రాజెక్టు సిడిపివో సుజాత వివరించారు. మంగళవారం మహిళా సంక్షేమ శాఖ అధ్వర్యంలో ధర్మవరం, జింకలపల్లి, గ్రామాలలో గ్రామస్థాయి బాల్య నివాహాలు. బాలి కార్మిక వ్యవస్థపై గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ సుజాత హాజయ్యి విసిపిసి యొక్క ముఖ్య ఉద్దేశం పై వివరించారు. అలాగే బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలల పై జరుగుతున్న వేధింపుల గురించి చర్చించగా ప్రతి తల్లిదండ్రులు, కూడా తమ పిల్లలను తమ యొక్క రక్షణలో ఉంచకొని ఏది మంచి ఏది చెడుఅని చిన్నప్పటినుంచి అవగాహన కల్పించాలని అమ్మాయిలకు చిన్న వయసులో వివాహాలు చేయడం ద్వారా ఆ పిల్లలకు గల హక్కులను వారు కోల్పోతారని అంతేకాక వారికి ప్రభుత్వం కొన్ని హక్కులను కల్పించగా వాటిని ప్రతి బాలలు స్వేచ్ఛగా అనుభవించే వాతావరణాన్ని పెద్దలుగా మనం కల్పించాలని హక్కులను ప్రతి ఒక్కరు గుర్తించి గౌరవించినట్లయితే బాలలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం మన జిల్లాలో మిరప సాగు, పత్తి సాగు అధికాంగా సాగు చేస్తారని వాటిలోఓ పనికి పిల్లలని పెట్టరాదని తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి పెద్దలుగా మీరు పొలంలో పనులు చేసుకోవచ్చని పిల్లల చదువుకి భంగం వాటిల్లకుండా ఉండే విధంగా చూడాలని సూచించారు. అలాగే ఆపదలో ఉన్న బాలలు,



బాల కార్మిక వ్యవస్థ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ సుజాత

రక్షణ, సంరక్షణ అవసరమున్న బాలల కోరకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 100 కు కాల్ చేసి సమాచారం అందించగలరని చెప్పారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 బాలల సంరక్షణ నిమిత్తం కాల్ చేసి సమాచారం అందించిన ఎడల వారు ఆపదలో ఉన్న బాలల కోసం 24 గంటలు అందుబాటులో ఉంటారని ఎలాంటి సమయంలో అయినా 1098 ను సంప్రదించి బాలలకు సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివలీల, సూపర్వైజర్ దస్తగిరి, స్కూల్ హెచ్‌యం రత్నయ్య, ఉమ మహేశ్వర్, పంచాయతీ సెక్రటరీ శారద, హెల్త్ సూపర్వైజర్‌లు శేఖర్, సత్యమ్మ, శ్రీనివాస్, ఎఎన్‌ఎం భారతి, పరిమిల, గ్రామ అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గోనడం జరిగింది.

# సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలి

- డయల్ 100 కాల్స్‌కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవాలి: జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి
- మదనాపురం పోలీస్ స్టేషన్‌కు ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

**కొత్తకోట జులై 09 ప్రభాతవార్త:** డబయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలని, సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని జిల్లా రక్షిత కె మూర్తి ఆదేశించారు. మంగళవారం మదనాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. దయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, నిరంతరం 24(7) గస్తీ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు గల రికార్డులను, ఫైల్స్‌ను పరిశీలించారు. సిసిటిఎన్‌ఎస్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని పీన్ సిబ్బంది అందరూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డికి వినతి

**గద్వాల ప్రతినిధి, జులై9 ప్రభాతవార్త:** నడ్డిగడ్డ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి సినియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు మోహన్ రావు మంగళవారం దినపత్రం ఇచ్చారు. ప్రజాస్వామ్యం మనుగడ సాధించాలంటే చక్కటి పరిపాలనఎంతో అవసరము అని సినియర్ సిటిజెన్ ఫోరమ్ అధ్యక్షులు మోహన్ రావు అన్నారు. తెలంగాణ ప్రాంత సమస్యలను పరిష్కరించి అభివృద్ధిని ఆకాంక్షించే నాయకులను ఎన్ను కోవాలని, ఓటుతో మార్పు తెద్దామనే నినాదంతో, సీనియర్ సిటిజన్ ఫోరమ్ నాయకులు ప్రచారం చేయడం జరిగింది అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా 1956 సంలు బాషాసంయుక్త నినాదంతో గద్వాల, అలంపూర్ తాలుకాలు కర్నాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా నుండి విడిపోయిన తర్వాత వెనుకబాటుతనానికి గల కారణాలు అందరికి తెలియజేస్తూ ఓటుతో మార్పు తెద్దాం అనే నినాదం అందరిని ఆకర్షంచి అభివృద్ధి పథంలో నడవని గత ప్రభుత్వాన్ని ఓటు ద్వారా ఓడించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకొచ్చినారు అన్నారు. కాంగ్రెస్ పాలనలో కర్ణాటక ఆరు జిల్లాలకు ఒక ప్రత్యేక అబివృద్ధి కమిటీని ఏర్పాటు చేసి తద్వారా నిధుల, విద్యా, వైద్యం అభివృద్ధి కొరకు నిధులు కేటాయిస్తూ ఇప్పటికి ప్రజల మన్ననలను పొందినది అన్నారు ప్రక్క ప్రాంతం కర్ణాటక రాష్ట్రం తరహాలో ఈ ప్రాంతం కూడా ఒక డెవలప్మెంట్ బోర్డు ఏర్పాటు చేసిన తద్వారా పైన తెలిపిన అంశాలు పరిగణలోకి తీసుకొని వెనుకబాటతవాని తొలగించే టకు తగిన అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాము అని వినతిపత్రం లో పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ అభ్యర్థన మేరకు నీతి ఆయోగ్, న్యూఢీల్లీ వారు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదించిన అంశాలు సాధ్యాసాధ్యాలను బట్టి కార్యాచరణ వుటుందని లేఖ ద్వారా తేది 28-05-2019 నేడు తెలుపడం జరిగిందన్నారు. రాయచూర్ జిల్లా నుండి విడి పోయిన గద్వాల, అలంపూర్ తాలుకాలు అభివృద్ధి చెందాలంటే డెవలప్మెంట్ బోర్డు ఏర్పాటు యొక్క ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. అది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ఆశిస్తున్నాము అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికీ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి జూపల్లి కిమాజీ జడ్ పి చైర్ పర్సన్ గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతయ్య కీ వినతిపత్రం ఇచ్చినట్లు అయన తెలిపారు.

## దివ్యాంగుల మండల సమితి ఏకగ్రీవ ఎన్నిక

జిల్లా అధ్యక్షులు నారందాసు శ్రీశైలం



నూతన మండల కమిటీతో జిల్లా కమిటీ సభ్యులు

**తెల్కపల్లి, జులై09 ప్రభాతవార్త:** మండలదివ్యాంగుల సమితిని నాగర్ కర్నూల్ జిల్లా దివ్యాంగుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా దివ్యాంగుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నారందాస్ శ్రీశైలం తెలిపారు. మండల దివ్యాంగుల పరిరక్షణ సమితి అధ్యక్షులుగా గంటా తిరుపతిరెడ్డితో పాటు మండల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి ముల్గర పరశురాములు, కోశాధికారివడ్డెమాన్‌రాజు, మండల కమిటిసభ్యులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమం



ఆవుజాతి పశువులకు వ్యాక్సినేషన్ వేస్తున్న పశు వైద్యాధికారులు

**తెల్కపల్లి, జులై 09 ప్రభాతవార్త:** మండలంలో ఆవుజాతి పశువుల్లో లంపి స్కిన్ వ్యాధి సోకకుండా వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగుతున్నట్లు మండల పశువైద్యాధికారి డా. నాగరాజ్ యాదవ్ మంగళవారం తెలిపారు. మండలంలోని తెల్కపల్లి, కమ్మరెడ్డిపల్లి, బొప్పెల్లి, వట్టిపల్లి తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమం ఆవుజాతి పశువుల్లో లంపి స్కిన్ డిసీస్‌ని అరికట్టడానికి 249 ఆవుజాతి పశువులకు టీకా వ్యాక్సినేషన్ వేసినట్లు తెలిపారు. ఈ వ్యాధి వలన పశువులలో చర్మానికి గడ్డలు గడ్డలుగా తయారై తీవ్రమైన జ్వరంతో బాధపడతాయని వాటి నిర్మూలనకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు, సిబ్బంది, పశువుల యజమానులు, రైతులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన శివాజీ సేన సమితి సభ్యులు




మొక్కలు నాటుతున్న దృశ్యం

**కల్వకుర్తిటౌన్, జులై09 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ప్రక్కన బీఎస్‌ఎన్‌ఎల్ ప్రాంగణంలో మంగళవారం శివాజీ సేన సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ వెంకట్‌రాములు హజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు బాసటగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాపాడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పురం శేఖర్‌రెడ్డి, వివేకానంద, మహేశ్వర్‌రెడ్డి, రామకృష్ణ, అరవింద్, నరసింహ, నరేష్, మల్లేష్, సందీప్ తదితరులు ఉన్నారు.

## ఉప్పునుంతల ఎస్సైకి ఘన సన్మానం

**ఉప్పునుంతల, జులై 09 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తాడూరు గ్రామంలో భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాఠశాల విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమానికి ఉప్పునుంతల ఎస్సై లెనిన్ ముఖ్య అతిదిగా హాజరై పలకలు, నోట్ పుస్తకాల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు పలకలు, నోట్‌పుస్తకాలను పంపిణీ చేయడం ఆదర్శనీయమన్నారు. భగత్‌సింగ్ యూత్ సభ్యులు, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఏ ఖలీద్, యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్‌గౌడ్, గోవింద్‌సింగ్, ప్రహ్లాదరామ్, చరణ్, శివ, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎస్సై లెనిన్‌ను సన్మానిస్తున్న యువకులు



స్టాళ్లలో ఏర్పాటు చేసిన ఆయిల్‌ను పరిశీలిస్తున్న సీఎంరేవంత్‌రెడ్డి

# ప్రతి జిపిలో ప్రభుత్వ బడి ఉండాల్సిందే..

- మండలానికి జూ. కళాశాల నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల ఉండాలి
- సాధ్యాసాధ్యాలపై పరిశీలించాలి
- జీతం తీసుకుంటున్నాం పని చేయాల్సిందే
- ఇకపై నేను ఆకస్మిక తనిఖీ చేస్తా
- విద్యారంగ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 09 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ ఐడిఓసిలో నిర్వహించిన విద్యారంగ సమీక్షలో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా ప్రభుత్వ బడి ఉండి తీరాలని ఆదేశించారు. అలాగే అన్ని మండలాల్లో జూనియర్ కళాశాలలు ఉన్నాయో లేదా? ఒకవేళ లేకుంటే కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులకు మేలు కలుగుతుందో లేదో ఆలోచించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం డిగ్రీ కళాశాల ఉండాలి లేకుంటే ఏర్పాటు చేసేందుకు అవకాశాలు పరిశీలించాలని క్షేత్రస్థాయిలో నివేదిక తయారు చేయాలని చెప్పారు. ప్రతి పార్లమెంట్ యూనిట్ ఆధారంగా నైపుణ్యాల అభివృద్ధి కేంద్రం ఉందా లేదా? మెడికల్, ఇంజనీరింగ్ కళాశాల ఉందా లేదా వివరాలు సమర్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. డీఈఓ, డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ తప్పనిసరిగా ప్రతిరోజు ఒకపూట పాఠశాలలు తనిఖీ చేయలని ఆ మేరకు పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందించాలన్నారు. కలెక్టర్ వారంలో ఒకరోజు పాఠశాలలు, ఆసుపత్రులు తనిఖీ చేయాలని, ఏ పాఠశాలలోనైనా ఉపాధ్యాయులు లేకపోతే తప్పనిసరిగా చర్య తీసుకోవాలన్నారు. మా బాధ్యతగా ప్రభుత్వ ఉద్యోగులకు నెల మొదటి రోజున జీతాలు ఇస్తున్నామని, విద్య శాఖలో అందరికీ ప్రమోషన్లు, బదిలీలు చేశామని మీ బాధ్యతను మీరు నెరవేర్చాలన్నారు. ఇకపై తానే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, పై అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సెక్రెటేరియట్ నుండి గ్రామ పంచాయతీ వరకు ఫేస్ రికగ్నిషన్ ఆప్ పెడతామన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని, జీతం తీసుకుంటున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పని చేయాల్సిందేనని తేల్చి చెప్పారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

# ప్రతి మండలానికి ఆరోగ్య కేంద్రం

- ప్రతి మండలానికి ఏరియా దవాఖాన ఉండాలి
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పూర్తి వివరాలు సమర్పించాలి
- వైద్యారోగ్య సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



కలెక్టరేట్ ఆవరణలో మొక్క నాటుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

అన్ని మండలాల్లో వైద్యారోగ్య కేంద్రాలు ఉన్నాయో లేదో నివేదించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలో ఏరియా ఆసుపత్రులపై వివరాలు సమర్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఆసుపత్రులు, నర్సింగ్ కళాశాలల వివరాలు, జిల్లా కేంద్రంలో ఆసుపత్రులు, వాటి వివరాలు ఇవ్వాలని కోరారు. అన్ని ఆసుపత్రులు, కళాశాలలు ఒకేచోట ఉండరాదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే వైద్యులకు ప్రోత్సాహకాలు ఇచ్చే విషయం ఆలోచించాలన్నారు. మహబూబ్‌నగర్ లాంటి అత్యంత వెనుకబడిన జిల్లాలో వైద్యారోగ్య శాఖలోని సమస్యలను అధిగమించేందుకు అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. సమస్యల పరిష్కారం మహబూబ్‌నగర్ నుండే పైలెట్ పద్ధతిన చేపట్టాలని కోరారు.

### మహబూబ్‌నగర్‌కు నిధులు మంజూరు

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సంబంధించి వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి నిధులు మంజూరు చేశారు. మహబూబ్‌నగర్ పట్టణంలో అంబేద్కర్ కళాభవన్ సమీపంలో 15 కోట్ల రూపాయల వ్యయంతో ఉర్దూఘర్ నిర్మాణానికి, పట్టణంలో 25 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త షాదీఖానాకు, మౌలాలిగుట్ట వద్ద ఐదు కోట్ల రూపాయల వ్యయంతో ముస్లిం గ్రేవీయార్డు ముఖ్యమంత్రి నిధులు మంజూరుకు ఓకే చెప్పారు.

# దవాఖానలోకి వర్షపు నీరు

- ఇబ్బందులు పడ్డ రోగులు



జడ్చర్ల, జూలై9, ప్రభాతవార్త: గత రెండు,మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి జడ్చర్ల దవాఖానలోని వర్షపు నీరు చేరుతున్నది. దవాఖాన చుట్టూ ఎత్తు ప్రాంతం ఉండడంతో నీరు దవాఖానలోకి చేరుకుంటున్నది. ఈ క్రమంలో మంగళవారం పెద్ద ఎత్తున వర్షపు నీరు ఆసుపత్రి ఆవరణలోకి రావడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. వర్షపు నీరు ఆసుపత్రిలోకి రాకుండా ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఆబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ ఎంపి డికే అరుణ, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

# 2025 డిసెంబర్ డెడ్‌లైన్

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి కలెక్టరేట్‌లో పార్టీ నాయకులతో ముఖాముఖ నిర్వహించారు. అనంతరం రంగాల వారీగా సమీక్ష నిర్వహించారు.

### కోయిల్‌సాగర్ సామర్థ్యం పెంచాలి..

ఎలాంటి ఆర్అండ్ఆర్ సమస్య లేకుండా కోయిల్‌సాగర్ ప్రాజెక్టు రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచడానికి పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం డిజైన్ చేసిన ఆయకట్టును పూర్తిస్థాయిలో అందించేందుకు స్పష్టమైన ప్రతిపాదన తయారు చేయాలన్నారు. కోయిల్‌సాగర్ కింద హాజిలాపూర్, చౌదర్‌పల్లి, నాగిరెడ్డిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్లకు అవకాశాలను పరిశీలించారు. నీటి లభ్యత ఆధారంగా వీటన్నింటిని పరిశీలించాలని సీఎం పేర్కొన్నారు. డిసెంబర్ 2025 నాటికి కోయిల్‌సాగర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఇంజనీర్లు హామీ ఇచ్చారు.

### ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయాలి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తప్ప ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై జరిగిన సమీక్ష సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించి సూక్ష్మస్థాయిలో నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారిగా నివేదిక సమర్పించాలని, అన్ని ప్రాజెక్టులపై స్టేటస్ రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. పాలమూరు



రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను చేయాలని, అలాగే పెండింగ్ బిల్లులను రెండవ ప్రాధాన్యత కింద చెల్లించాలని, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే పనులపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జవహర్ నెట్టెంపాడు ప్రాజెక్టు మొత్తాన్ని మరోసారి రీ ఎగ్జామిన్ చేయాలని, సాంకేతిక సమస్యలు, ఇతర సమస్యలను గుర్తించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రాజెక్టు పూర్తికి ఎంత సమయం పడుతుంది? ఎంత మొత్తం నిధులు కావాలో స్పష్టంగా అధికారులు నివేదిక సమర్పించాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ మంత్రితో చర్చించి తుది ప్రతిపాదనలు తయారు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్డీఎస్‌కు సంబంధించి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌తో చర్చించాల్సిన విషయాలు, పరిష్కరించాల్సిన అంశాలను రూపొందించాలని సూచించారు. తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తికి ఏం కావాలో ప్రతిపాదనలు తయారు చేయాలని, ఆర్డిఎస్‌పై కొత్త ప్రతిపాదనకు ఏమేమి కావాలో ఆలోచించి ప్రతిపాదించాలన్నారు. రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్‌పై సమీక్షిస్తూ ఖానాయ్‌పల్లి ఆర్అండ్ఆర్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఇందుకు అవసరమైతే గ్రామసభ నిర్వహించి రీ సర్వే, ప్రాజెక్టు నిర్మాణంలో ఇండ్లు, భూములు కోల్పోయిన వారికి పునరావాస కల్పనలో ఏ మాత్రం జాప్యం చేయవద్దన్నారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహిస్తూ ఎలాంటి ఆర్అండ్ఆర్ సమస్య లేకుండా కోయిల్‌సాగర్ ప్రాజెక్టు రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచడానికి పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం డిజైన్ చేసిన ఆయకట్టును పూర్తి స్థాయిలో అందించేందుకు స్పష్టమైన ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. కోయిల్‌సాగర్ కింద హాజిలాపూర్, చౌదర్‌పల్లి, నాగిరెడ్డిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌లకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. నీటి లభ్యత ఆధారంగా వీటన్నింటిని పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. డిసెంబర్ 2025 నాటికి కోయిల్‌సాగర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఇంజనీర్లు హామీ ఇచ్చారు. అన్ని ప్రాజెక్టుల కింద భూసేకరణ ఆర్అండ్ఆర్ చెల్లింపులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పెండింగ్ బిల్లుల చెల్లింపుకు వెంటనే చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి తెలిపారు. పాలమూరు రంగారెడ్డి తప్ప అన్ని ప్రాజెక్టులను 18 నెలల్లో పూర్తి చేయాలని ప్రతి ప్రాజెక్టు వారిగా సూక్ష్మస్థాయిలో స్టేటస్ రిపోర్టు తయారు చేసి ఇవ్వాలని ఆదేశించారు. మండలం, గ్రామాల వారిగా ఆయకట్టు వివరాలను రూపొందించాలని, ప్రతి ప్రాజెక్టుకు స్టేటస్ రిపోర్టు ఉండాలన్నారు. ఆయా ప్రాజెక్టుల కింద కొత్త ప్రతిపాదనలను, న్యాయపరమైన వివాదాలకు అవకాశం లేకుండా రూపొందించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన పనులన్నింటిని పూర్తి చేయాలని ప్రతి ప్రాజెక్టుపై 30 రోజులకు ఒకసారి సమీక్ష ఉంటుందన్నారు. అన్ని ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో సందర్శించి పూర్తి నివేదిక ఇవ్వాలని సూచించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ మాట్లాడుతూ ప్రాజెక్టుల కింద భూసేకరణ చెల్లింపులను తక్షణమే చేయాలని, గతంలో పూర్తయిన ప్రాజెక్టులకు సైతం చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని, నెట్టెంపాడు 19వ ప్యాకేజీ ఇంకా పూర్తి కాలేదని, జూరాల నుండి పాలమూరు రంగారెడ్డికి నీరు తీసుకుంటేనే పాలమూరు రంగారెడ్డి పూర్తవుతుందని దీనిపై ఒకసారి ఆలోచించాలని కోరారు.



సీఎంకు జ్ఞాపికను అందజేస్తున్న ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి, చిత్రంలో మంత్రులు, ఎమ్మెల్యే



చిట్టెం పర్ణికారెడ్డి



అనిరుధ్‌రెడ్డి



వాకిటి శ్రీహరి



తూడి మేఘారెడ్డి

# కేఎల్‌ఐ పనులు పూర్తి చేయాలి

### ఈనెల 14లేదా 15న ఇరిగేషన్ మంత్రితో సమీక్ష

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 09 ప్రభాతవార్త : మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని 100% పనులు పూర్తిచేసే దిశగా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఐడిఓసిలో మంత్రులు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఈనెల 14న లేదా 15న సంబంధిత ఇరిగేషన్ మంత్రితో సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేరోజు ప్రాజెక్టుకు సంబంధించి తుది అప్రూవల్‌ను తీసుకోవాలని తెలిపారు. ఈ మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం తెలిపారు. ఇకపై ప్రతినెల ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై తానే స్వయంగా సమీక్షించనున్నట్లు వెల్లడించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఉమ్మడి పాలమూరును సస్యశ్యామలం చేసే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు పనుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రాజెక్టు నిధుల విడుదలకు సంబంధించి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పనులు వేగవంతంగా చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం

మహబూబ్‌నగర్ నూతన కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులు, విద్య, వైద్యం తదితర ముఖ్య అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా మహ బూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 396.09 కోట్లతో అభవృద్ధి కార్యక్రమాలకు సంబంధించి కలెక్టరేట్లోనే శంకుస్థాపనలు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ. 353.66 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయగా, పాలమూరు యూనివర్సిటీలో రూ. 42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 10 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మాణానికి, దేవరకద్రలో రూ. 6.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి, మహబూబ్ నగర్ రూరల్‌లో రూ. 3.25 కోట్లతో కేజీబీవీ భవన నిర్మాణానికి గండీడ్‌లో రూ. 6.20 కోట్లతో కేజీబీవీ భవన నిర్మాణానికి పాలమూరు యూనివర్సిటీలో రూ. 13.44 కోట్లతో ఎస్టీపీ, అకాడమిక్ బ్లాక్, గ్యాలరీ పనులకు, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో రూ. 37.87 కోట్లతో సిసి రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ పనులకు, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో రూ. 276.80 కోట్లతో ఎస్టీపీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



# మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభం..

రూ.15 లక్షల వ్యయంతో ఐడిఓసిలో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి క్యాంటిన్‌ను సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. హన్వాడ మండలం విజయలక్ష్మి మహిళా సంఘం ద్వారా ఈ క్యాంటిన్‌ను ఏర్పాటు చేయగా ముఖ్యమంత్రి అక్కడే భోజనం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 3680 మహిళా సంఘాల గ్రూపులకు రూ. 334.02 కోట్ల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా మంత్రులు, కలెక్టర్‌లు, అధికారులతో సాగునీటి ప్రాజెక్టులు,వైద్యం, ఆరోగ్యం, విద్యా రంగంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షో జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఆబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు జితెందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌వి శవరాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యేలు, ఎంపిలు కష్టపడి కార్యకర్తలను సర్పంచ్‌లుగా గెలిపించాలని ఆదేశించారు. 2009లో కెసిఆర్ ఎంపిగా గెలిపిస్తే పాలమూరును ఎండబెట్టాడని ఆరోపించారు. తాను కార్యకర్తల్లో ఒకడినే అని, ఇవాళ కార్యకర్తల అండ బలంతోనే కెసిఆర్‌ను ఓడించాని మోడీని ఢీకొట్టానని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ గతంలోనూ ఉద్యమం సమయంలో విద్యార్థుల శవాల మీద రాజకీయాలు చేసిందని చెప్పారు. ఓ శ్రీకాంతాచారి, కానిస్టేబుల్



హాజరైన కార్యకర్తలు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

యాదయ్యతో పాటు వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. నిరుద్యోగుల ఇబ్బందులను తను కల్లారా చూశాను కాబట్టే జాబ్ క్యాలెండర్ రూపొంది స్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో కార్యకర్తలు ఈ విషయాన్ని యువ తకు నిరుద్యోగులకు వివరించాలన్నారు. డీఎస్సీని పోస్టుపోన్ చేయాలని కోరుతున్నారని అందులో ప్రధానంగా కోచింగ్ సెంటర్ల మాఫియా, బిఆర్ఎస్ నాయకులే కలసి ఆందోళన చేస్తున్నారని ఆరోపించారు. డీఎస్సీని పోస్టుపోన్ చేస్తే నిరుద్యోగులే నష్టపోతారని అందుకే చేయడం లేదని స్పష్టం చేశారు. గిరిజన బిడ్డ మోతిలాల్, మరో బిడ్డ జడ్సన్‌లాంటి వారే ఆందోళనలు ఆమరణ దీక్షలు ఎందుకు చేయాలని, నిరుద్యోగులపై అంత ప్రేమ ఉంటే మామ అల్లుళ్ళు కెటిఆర్, హరీష్‌రావు ఆర్ట్స్ కళాశాల వద్ద ఆమరణ దీక్ష చేయాలని వాళ్లకు సెక్యూరిటీ తాను కల్పిస్తానని ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బిఆర్ఎస్‌లో చేర్చుకున్నప్పుడు లేని రాజనీతి ఇప్పుడు ఎందుకు గుర్తొస్తుందని ప్రశ్నించారు. ఇప్పుడే ఇంకా ఏం కాలేదని ముందుంది ముసళ్ళ పండగ అంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తుందని, ఇప్పటికే మహిళలకు ఆర్టీసి ఉచిత బస్సు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆగస్టులో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు.